# విట్ వర్శిటీ, ఎకెఎస్ ఐఎఎస్ అకాడమీ ఒప్పందం

మన తెలంగాణ/ హైదరాబాద్ : విఐటి ఎపి విశ్వవిద్యాలయం, ఎకెఎస్ ఐఎఎస్ అకాడమీల మధ్య అవగాహన ఒప్పందం(ఎంఒయు) కుదిరింది. ఈ మేరకు ఇరువర్గాలు విఐటి అడ్మిన్ కార్యాలయంలో సంతకాలు చేశారు. ఈ సందర్భంగా విఐటిఎపి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా. ఎస్.వి.కోటారెడ్డి మాట్లాడుతూ, విఐటి ఎపి, ఎకెఎస్ ఐఎఎస్ అకాడమీల పరస్పర సహకారంతో కెరీర్ ఆధారిత గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం కోరుకుంటున్న విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పబ్లిక్ సర్వీసెస్‌లో బిఎ, ఎంఎ డ్యుయల్ డిగ్రీతో పాటు విద్యార్థులకు ఐఎఎస్ శిక్షణ ఇవ్వబడుతుం దని తెలిపారు. తద్వారా వారు విఐటిఎపి నుండి గ్రాడ్యుయేట్ అయ్యే సమయానికి సివిల్ సర్వీసెస్ అనుబంధ అనుబంధ పరీక్షలకు సిద్ధంగా ఉంటారని అన్నారు. ఎకెఎస్ ఐఎఎస్ అకాడమీ సిఇఒ శశాంక్ మాట్లాడుతూ, దేశంలో కష్టతరమైన పోటీ పరీక్షలైన ఐఎఎస్, యుపిఎస్‌సి సివిల్ సర్వీస్ పరీక్షలో రాణించటానికి బెంచ్ మార్క్ సంస్థను స్థాపించాలనే దృష్టితో ఎకెఎస్ ఐఎఎస్ అకాడమీ స్థాపింపినట్లు తెలిపారు. అనేక మంది విద్యార్థులు ఐఎఎస్ లక్ష్యాన్నిసాధించడానికి ఈసంస్థ వీలు కల్పించిందని అన్నారు. విఐటిఎపి విశ్వవిద్యాలయం వంటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయంతో ఎంఒయు కలిగి ఉండటం వల్ల విద్యార్థులకు ప్రారంభ దశలోనే సహాయపడటమే కాకుండా, సమర్థవంతమైన అభ్యాసానికి రోడ్‌మ్యాప్‌ను అందించడంలో వీలు కలుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు విజయమార్గంలో ప్రయాణించేలా సహకారం అందించవచ్చని అన్నారు. ఈ వినూత్న డిగ్రీ + ఐఎఎస్ ప్రోగ్రాం కోసం విఐటిఎపి అందించే బలమైన విద్యావ్యవస్థతోపాటు ఎకెఎస్ ఐఎఎస్ చేత పోటీపరీక్షలకు మార్గదర్శకత్వంతో ఖచ్చితమైన ఫలితాలను సాధించగలమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విఐటిఎపి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ సి.ఎల్.వి. శివకుమార్, విఐటిఎపి స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్, హ్యూమానిటీస్ డీన్ ఇంఛార్జ్ డాక్టర్ సుస్మిత శ్యామ్ సుందర్, ఎకెఎస్ ఐఎఎస్ డైరెక్టర్ సుధా పాల్గొన్నారు.





www.manatelangana.news
మన తెలంగాణ
Fri, 16 April 2021
https://epaper.manatelangana